శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఉన్నత పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి



**నెల్లూరురూరల్, నవంబరు10 ప్రభాతవార్త** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉన్నత పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. గురువారం నెల్లూరురూరల్ మండలం పాతవెల్లంటి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాడు - నేడు పనులను పరిశీలించారు. విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించిన అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలును సమీక్షించారు. అంతేకాకుండా విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, అభివృద్ధి పనులను నాణ్యతాప్రమాణాలతో వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తద్వారా విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని కోరారు. విద్యార్థులకు పరిశుభ్రంతో పాటూ పోషక విలువలతో కూడిన భోజనాన్ని వడ్డించాలని ఆదేశించారు. ఉన్నత పాఠశాల విద్యను ప్రజలకు చేరువ చేశే లక్ష్యంతో వైయస్సార్‌పి రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాడు - నేడు పథకాని న్ని రూపొందించి, ఆచరణయోగ్యం చేసిందన్నారు. తద్వారా విద్యాలయాల్లో మౌళిక సదుపాయాల కల్పనతో పాటూ ఉత్తీర్ణతా శాతాలు పెంపొందుతాయన్న అశాభావాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేసిన ఆమె పాఠశాల ప్రాంగణంలో జగనన్న హరితవనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఉపాధ్యాయులుతో పాటూ సిబ్బందిని నియమిస్తామని హామి ఇచ్చారు. వైకాపా నాయకులు చేవిరెడ్డి ప్రభాకరరెడ్డి, వేమిరెడ్డి ఆదిశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కంరించుకుని నెల్లూరు జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, కార్పొరేషన్ కమిషనర్ డి.హరితలు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక పొదలకూరు రోడ్డులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కమిషనర్ మంత్రికి వివరించారు.



## క్రీడా పోటీల్లో 9 మంది విద్యార్థులు ఎంపిక



**నెల్లూరు టౌన్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల (మైనారిటీ బాలురు) ఆటోనగర్, నెల్లూరు ప్రిన్సిపాల్ టి.కామేశ్వరి ఆధ్వర్యంలో నెల్లూరు గ్రామీణం నుంచి నియోజకవర్గ పరిధిలో ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరుగుతున్న జిల్లా స్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలకు పాఠశాల నుంచి 9 మంది ఎంపిక కావడం జరిగిందని పీఈటీ కె.సురేష్, ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**కోవూరు, నవంబరు10ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నా మానిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం క్రమం తప్పకుండా ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల ఖాతాలో వేయడమే కాకుండా మహిళల స్వయం అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం వేగూరు పంచాయతీలోని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి గురువారం 113 పొదుపు సంఘాలకు 12.18 కోట్ల మేర బ్యాంకు రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాజ్యసభ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి కోవూరు నియోజకవర్గంలో ఆయన నిధుల నుంచి 2.50 కోట్ల మే అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆయన సొంత నిధుల నుంచి ఎన్నో ఆర్వో ప్లాంట్లు కూడా ఏర్పాటు చేశారన్నారు. కష్టపడి పైకి వచ్చిన మనసున్న ఆయనే అని పేర్కొన్నారు. జిల్లాలో ఎంతో మందికి డబ్బులు ఉన్నా వాటిని ఖర్చుపెట్టే మనస్సు కొందరికే ఉంటుందన్నారు. పేదలు ఏ సాయానికి వచ్చినా అడగకుండా వారి సమస్యలు తీర్చే వ్యక్తి



ప్రభాకర్‌రెడ్డినే అన్నారు. అటువంటి మంచి మనసున్న వ్యక్తి తన నియోజకవర్గంలోని ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. ఇప్పటికే ఇందుకూరుపేటలోని గ్రామాన్ని దత్తత తీసుకుని 2.50 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. 1.50 కోట్ల వ్యయంతో ఇనమడుగు, వేగూరు మధ్య విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా కలిగిందన్నారు. అదేవిధంగా మరో 40 లక్షల వ్యయంతో సింగిల్ ఫేస్‌ను 3 ఫేస్‌గా మార్చడం జరిగిందన్నారు. ఇప్పటివరకు కోవూరు నియోజకవర్గంలోని 31 సచివాలయాల్లో 31,274 గృహాలను పరిశీలించి అనేక సమస్యలు కూడా అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

అంతకుముందు వేగూరు గ్రామ పంచాయతీకి వచ్చిన వీరిరువురిని వేగూరు నాయకులు పూలవర్షంతో స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన ఈ పంచాయతీకి చెందిన ఎస్‌కే కరిష్మా అనే యువతికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా స్వయం ఉపాధికి గానూ కుట్టుమిషన్‌ను పంపిణీ చేశారు. దీంతో ఆర్థికాభివృద్ధిని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఆత్మ చైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, వైసీపీ నేతలు మహేష్ యాదవ్, సుధీర్, విజయసేనారెడ్డి, అమర్, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, వైసీపీ నేతలు శివకుమార్‌రెడ్డి, చిరంజీవి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఇరిగేషన్ డీఈ కృష్ణమోహన్, వివిధ శాఖల ఏఈలు వెంకటేశ్వర్లు, పరమేశ్వరలింగం జగదీష్, భాస్కర్‌రెడ్డి,, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీహరి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, వలంటీర్లుతదితరులు ఉన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**నెల్లూరు,నవంబరు10 ప్రభాతవార్త-విద్య** నిరుద్యోగ యువతకు నైపుణ్యాలను పెంపొందించి తద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక డికెడబ్ల్యు కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ ఆధ్వర్యంలో డ్రోన్ పైలెట్‌లుగా శిక్షణ పొందిన వారికి జిల్లా కలెక్టర్ సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో డ్రోన్ టెక్నాలజీలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం డ్రోన్ టెక్నాలజీని వ్యవసాయ రంగంలోనూ, డోర్ డెలివరీలోను, రీ సర్వే కార్యక్రమాల్లో, అటవీ సంరక్షణలో వినియోగించడం జరుగుతున్నదని తెలిపారు. నేడు జిల్లాలో 115 గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందన్నారు. పరిశ్రమల్లో, పోర్టుల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలియజేశారు. అందుకు అనుగుణంగా అవసరమైన శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తూ జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉద్యోగాలు




కల్పించడం జరుగుతుందని వివరించారు. అందులో భాగంగా డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను తయారు చేయడం జరిగిందన్నారు.

**గ్రామీణ యువత వద్దకే కంపెనీలు...**

జాబ్ మేళా కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల యువత దగ్గరకు కంపెనీ ప్రతినిధులను తీసుకొచ్చి ఉపాధి కల్పించి వారి భవిష్యత్తుకు మంచి అవకాశాలు చూపించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం చదువుతున్న సమయంలో యువతకు ఉద్యోగవకాశాలు మెరుగుపరచుకునేందుకు విషయ అవగాహనతో పాటు సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన కలిగేలా ఇంటర్న్‌షిప్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, ప్రతి రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న శిక్షణా కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థినీ ఇతరులకు ఆదర్శంగా నిలిచి ఓటర్‌గా తమ పేరును నమోదు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.డి.మస్తాన్ వలీ మాట్లాడుతూ మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ ద్వారా డ్రోన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో యువతకు డ్రోన్ పైలెట్‌గా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మొదటి బ్యాచ్‌లో 25 మందికి డ్రోన్ టెక్నాలజీలో పైలెట్లుగా శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికేట్లను ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రస్తుతం డ్రోన్ టెక్నాలజీలో మంచి డిమాండ్ ఉందని, అందుకు అనుగుణంగా శిక్షణ పొందిన వారు తక్కువగా ఉన్నారని, నేటి యువత ప్రభుత్వం డ్రోన్ టెక్నాలజీలో అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు అంది పుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా ఉపాధి కల్పన అధికారి సురేష్‌బాబు, డికెడబ్ల్యు కళాశాల ప్రిన్సిపాల్ గిరి, శిక్షణ పొందిన డ్రోన్ పైలెట్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దామరమడుగు సచివాలయం పరిశీలించిన జెసి



**బుచ్చి నవంబర్ 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు సచివాలయాలను జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు పరిశీలించి సచివాలయ సిబ్బందితో ప్రభుత్వ స్కీములు అమలు తీరుపై ప్రశ్నించారు. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, తదితర ప్రభుత్వం స్కీములు ప్రజలకు పూర్తి స్థాయిలో అందెలే చూడాలని ఆయన సూచించారు. అలాగే మండలంలో గృహనిర్మాణాలు వేగవంతం చేయలని చెప్పారు. రెవిన్యూ రీసర్వే వేగవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహరావు, తహసిల్దారు ప్రమీల, సిబ్బంది పాల్గొన్నారు.

## కావలి నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వెంకట రమణ

**కావలి, నవంబరు 10 ప్రభాతవార్త** కావలి నూతన డిఎస్పీగా యం.వెంకట రమణ గురువారం బాధ్యతలు చేపట్టారు. తిరుపతి స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న వెంకట రమణను కావలి డిఎస్పీగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో ఆయన కావలిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడారు. కావలి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు పోలీసులు జవాబుదారితనంగా వుండేలా పాటుపడతామన్నారు. డిఎస్పీగా ప్రజల మన్ననలు పొందుతామన్నారు. ఈ సబ్ డివిజన్‌లోని పరిస్థితుల్ని అధ్యయనం చేసి మంచి పాలన అందిస్తామన్నారు. కావలి సబ్ డివిజన్‌లోని పోలీస్ అధికారులు ఆయనను కలిశారు. దాదాపు ఆరు నెలల పాటు కందుకూరు డిఎస్పీ కండే శ్రీనివాసులు కావలి ఇన్‌చార్జ్ డిఎస్పీగా వ్యవహరించడం తెలిసిందే. నూతన డిఎస్పీగా వెంకట రమణ బాధ్యతలు స్వీకరించడంతో ఇన్‌చార్జ్ పాలన ముగిసినట్లయింది.



## ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం



**నెల్లూరురూరల్, నవంబరు10 ప్రభాతవార్త** ప్రజారోగ్య పరిరక్షణే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మాజీమంత్రి, సిటి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. గురువరం నగరంలోని బారకాసు సెంటర్ లంగర్‌ఖానా వద్ద రూ.1.05 కోట్ల అంచనాలతో నూతనంగా నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, నగరంలో ప్రజారోగ్య పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువ చేశే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వివిధ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు ఆరోగ్య కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**దీపోత్సవ ఏర్పాట్లు పరిశీలన:**
నగరంలోని వి‌ఆర్ మైదానంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11, 12, 13 తేదీల్లో జరుగనున్న కార్తీక మాస లక్ష దీపోత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే అనిల్ గురువారం పరిశీలించారు. దీపోత్సవాన్ని ప్రతియేటా వేడుకగా నిర్వహిస్తోన్న విపిఆర్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. ప్రజలు దీపోత్సవంలో విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**త్వరితంగా ఫ్లైఓవర్ పనులు:** నగరంలోని హరనాదపురం వద్ద నిర్మిస్తోన్న ఫ్లైఓవర్ వంతెన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అనిల్ ఆదేశించారు. గురువారం ఆయా పనులను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమానికి అధికారులు నిరంతర సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్లు, అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతికి మద్ధతుగా 14న భారీ బహిరంగ సభ



**నెల్లూరు నవంబర్ 10, ప్రభాతవార్త-వైద్యం** ఉద్యమాల పురిటిగడ్డ సింహపురి నడిబొడ్డున ఈ నెల 14న అమరావతికి మద్ధతుగా సాయంత్రం 3గంటలకు నగరంలోని నర్తకి సెంటర్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఆ సభను దిగ్విజయం చేయాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిలు ధ్వజమెత్తారు. గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో రూరల్, నగర నియోజకవర్గాల నాయకులతో సోమిరెడ్డి, అబ్దుల్‌అజీజ్, శ్రీనివాసులురెడ్డిలు సమావేశం నిర్వహించారు. అమరావతి ఎంపిక ఏకగ్రీవ నిర్ణయమని, అప్పట్లో సీఎం చంద్రబాబు, వైసీపీ, బిజేపీ, సిపిఎం, సిపిఐ నేతలు ప్రతిపాదిస్తే మద్ధతు తెలిపారని గుర్తుచేశారు. అమరావతికి కేంద్రం కూడా ఒకే చెప్పిందని, సాక్షాత్తు ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన కూడా చేయడం జరిగిందన్నారు. ఆరోజు జగన్ దానిపై అభ్యంతరం తెలిపి ఉంటే రైతులు ఆనాడు పొలాలు ఇచ్చేవారు కాదన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు నడిబొడ్డున ఉన్న అమరావతిని రాజధానిగా అందరూ అంగీకరిస్తున్నారన్నారు. నెల్లూరుకు అమరావతి 270కిలోమీటర్లు, అదే విశాకపట్నం 670 కిలోమీటర్లన్నారు. రాజధానిపై తిరుపతిలో 20 నిమిషాలు నిరసన చేస్తే మాపై కేసులు పెట్టారని వారు ఆరోపించారు. కావలిలో దళిత సోదరుడు కరుణాకర్ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళితే అక్కడ కేసులు పెట్టారన్నారు. రాష్ట్రంలో దుర్మార్గ పాలన సాగుతోందని తెలిపారు. దేశంలోని అత్యంత సంపన్నుల్లో ఒకరైన అరబిందో ఫార్మా కంపెనీ యజమానులు విజయసాయిరెడ్డితో వియ్యం పొంది విశాఖ భూములపై కన్నేశారని విమర్శించారు. ఇప్పటికే సీబిఐ, ఈడీ కేసుల్లో అరెస్టు అయ్యారని, ఇంకా ఎన్ని వేలకోట్లు సంపాదిస్తారన్నారు. సర్వేపల్లిలో మంత్రి కాకాణి వెయ్యి కోట్లుకు పైగా ఆస్తులు సంపాదించినా ఆయనకీ ఆశ తగ్గక దోపిడిని కొనసాగిస్తున్నాడన్నారు. రాష్ట్ర కార్యదర్శి జెన్ని.రమణయ్య, తాళ్ళపాక.అనూరాధ, జాఫర్‌షరీఫ్, కువ్వారపు.బాలాజీ, దొడ్డపనేని.రాజానాయుడు, సాభిర్‌ఖాన్, పనబాక.భూలక్ష్మి, మేకల. రామ్మూర్తి, పిట్టి.సత్యనాగేశ్వరరావు, ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్, శైలేంద్రబాబు, జహీర్ పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కాకాణి జన్మదిన వేడుకలు

**నెల్లూరురూరల్, నవంబరు10 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం నగరంలోని క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. పలువురు ప్రజాప్రతినిదులు, అధికారులు, ప్రముఖులు, అభిమానులు మంత్రి కాకాణిని కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధరబాబు, ఎస్పీ విజయరావు, విక్రమ సింహపురి యూనివర్శిటి వైస్ చాన్సలర్ సుందరవల్లి, నుడా చైర్మెన్ ద్వారకానాథ్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హరిత, డిపిఓ ధనలక్ష్మి, జడ్పీ సిఇఓ చిరంజీవి, డ్వామా పిడి వెంకటరావు, విజయడెయిరీ చైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, యువనేత ఆనం రంగమయూర్‌రెడ్డి తదితరులు కాకాణిని అభినందించిన వారిలో ఉన్నారు.



# విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించండి

**బిట్రగుంట, నవంబరు 10 ప్రభాతవార్త** విద్యార్థులలో సైన్స్ పట్ల ఆకర్షితుల్ని చేసి వారిలో సృజనాత్మకతను పెంపొందించి శాస్త్రవేత్తలుగా తయారు చేయాలని గుంటూరు ప్రాంతీయ విద్యాశాఖ రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు పిలుపునిచ్చారు. బోగోలు మండలం పాతబిట్రగుంట వంటేరు చినబాబుల్‌రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అటల్ టింకరింగ్ నోడల్ ఉపాధ్యాయులకు నిర్వహించిన సైన్స్ వర్క్ షాపులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటిఎల్ లాబ్‌లను ఉన్నత పాఠశాలలో క్రమంతప్పకుండా



నిర్వహించాలని విద్యార్థుల చేతనే సొంతంగా ప్రాజెక్టులను తయారుచేయించి ఒక కరికులమ్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎటిఎల్ లాబ్స్ ప్రాజెక్టులో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో వుండేలా నోడల్ టీచర్స్ పనిచేయాలని ఆదేశించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లాలోని 32 పాఠశాలలకు సంబంధించిన టీచర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జి.శ్రీనివాసులు, మండల విద్యాశాఖాధికారి జయంతిబాబు, పాతబిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, జిల్లా శిక్షణ రిసోర్స్ పర్సన్స్‌కళ్యాణ్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 70 లక్షలతో ఆలయ జీర్ణోద్దరణ పనులు
### - బయల్పడిన పాతకాలం నాటి నాణేలు





**కోవూరు, నవంబరు10ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో ఆలయ జీర్ణోద్దరణ కార్య క్రమంలో భాగంగా గురువారం స్వామివారి విగ్రహాలను పైకి తీసే కార య్రక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా దేవాదాయ శాఖ అధికారులు , రెవెన్యూ, పోలీసుల సమక్షంలో సాంప్రదాయబద్ధంగా చేపట్టారు. ఈ ఆలయ జీర్ణోద్దరణ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు 70 లక్షల వ్యయంతో పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా కింద ఉన్న విగ్రహాలను పైకి తీసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విగ్రహాల కింద పాతకాలం నాటి పురాతన నాణేలు లభ్యమయ్యాయి. వీటిని అధికారుల సమక్షంలో పరిశీలించి రిజిస్టర్‌లో నమోదు చేయడం జరిగిందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి దర్గయ్య తెలిపారు. ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్, గ్రామ రెవెన్యూ అధికారి ప్రసాద్‌రావు, మాజీ సీడీసీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ చైతన్య, సంపూర్ణమ్మ, తదితరులు ఉన్నారు.

## సామాజిక తనిఖీ బహిరంగ వేదిక నేడే

**మర్రిపాడు,నవంబర్10,ప్రభాతవార్త:** మర్రిపాడులో శుక్రవారం ఉదయం 10గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహిస్తామని ఎంపిడిఓ నాగమణి తెలిపారు. ఈ వేదికలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకం లో మర్రిపాడు మండలంలోని 24పంచాయతీల్లో 1-4-2020నుండి 31-3-2022తేదీ వరకు జరిగిన పంచాయతీరాజ్, సోషల్‌ఫారెస్ట్, ఉపాదిహామీ పథకం, ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్, పశుసంవర్ధక , వెలుగు, ఇతర శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు 13, 14వ విడదతల సామాజికి తనిఖీ నిర్వహించనున్నారు. కావున అన్ని శాఖల అధికారులు హాజరై జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## ఎన్‌సిసి క్యాడెట్లు అత్యవసర చికిత్సలపై అవగాహన పెంచుకోవాలి



**కావలి, నవంబరు 10 ప్రభాతవార్త:** ఎన్‌సిసి క్యాడెట్లు విపత్తు నిర్వహణ, అత్యవసర చికిత్సలపై అవగాహన పెంపొందించుకోవాలని కావలి రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ శిక్షకులు, నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.మాధవరెడ్డి తెలిపారు. ముసునూరులోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూలులో నిర్వహిస్తున్న ఎన్‌సిసి కంబెన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ, ప్రాథమిక చికిత్సలపై గురువారం డాక్టర్ మాధవరెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మానవ శరీరంలోని ముఖ్య భాగాలపై అవగాహన పెంపొందించారు. విపత్కర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో ప్రయోగపూర్వకంగా క్యాడెట్లకు తెలియజేశారు. కార్డియాక్ అరెస్ట్ జరిగినప్పుడు రక్త ప్రసరణను కొనసాగించే సిసిఆర్ విధానాన్ని క్యాడెట్ల చేత చేయించారు. అత్యవసర పరిస్థితులలో వైద్య సిబ్బంది, 108 వాహనం వచ్చేలోగా ప్రాణాలను కాపాడే విధానాలపై వివరించారు. ప్రతి ఎన్‌సిసి క్యాడెట్ ప్రాథమిక చికిత్సపై తప్పనిసరిగా అవగాహన పెంపొందించకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కమాండెంట్ కల్నల్ ప్రవీణ్‌కుమార్ పాండే డాక్టర్ మాధవరెడ్డిని ఘనంగా సత్కరించి అభినందించారు. డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ సునీల్‌కుమార్, సుబేదార్ మేజర్ రాజేష్, ఎన్‌సిసి అధికారులు బాలబ్రహ్మాచారి, షరీఫ్, మోహన్‌రెడ్డి, ప్రసాద్, రెడ్‌క్రాస్ సిబ్బంది పద్మావతి, మధుసూదన్‌రెడ్డి, మిలటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలి



**ఉలవపాడు, నవంబరు 10, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి ఎం.ధనలక్ష్మి ఆదేశాల మేరకు గురువారం మండల పరిషత్ అబివృద్ధి అధికారి ఎల్.చెంచులక్ష్మి ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ రవీంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో అక్షర చైతన్యం-2 కార్యక్రమం గురించి ఉలవపాడు మండలంలోని 16 సచివాలయాలకు సంబంధించిన వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు, మహిళా శిశు సంక్షేమ కార్యదర్శులకు సంయుక్తంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వాలంటీర్ల ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకొని అక్షరాస్యులుగా తయారు చేయాలని, జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా ప్రతి నిరక్షరాస్యుడు అక్షరాస్యుడుగామారుతూ మనిషికి ఒక మొక్క నాటి పర్యావరణం కాపాడాలని ఎంపీడీఓ సూచించారు. ఉలవపాడు మండల విస్తరణాధికారి పాల్గొని వెల్ఫేర్ అసిస్టెంట్లకు, మహిళా పోలీసులకు అక్షర చైతన్యం-2 గురించి దిశా నిర్ధేశం చేయడం జరిగింది. గతంలో జరిగిన అక్షర చైతన్యం గ్రామ పంచాయతీలో చాలా మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో తనకున్న అనుభవాన్ని పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ జ్యోతి, అన్ని సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## జీవీఎస్‌ఎం ప్రభుత్వ కళాశాలలో ఇంటర్నేషనల్ అకౌంటింగ్ డే వేడుకలు




**ఉలవపాడు, నవంబరు 10, ప్రభాతవార్త:** ఉలవపాడులోని జీవీఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన ఇంటర్నేషనల్ అకౌంటింగ్ డేను ఘనంగా నిర్వహించారు. వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యాపకురాలు హరిత మాట్లాడుతూ ఇంటర్నేషనల్ అకౌంటింగ్ డే గురించి తెలిపి ప్రస్తుత పోటీ ప్రపంచంలో అకౌంటింగ్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎంత ఉన్నత చదువులు చదివినా ఆర్థిక పరమైన అంశాల్లో వెనుకబడి ఉంటారని, అందువల్ల మీరు విద్యార్థి దశ నుంచే ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలని, సంపాదించటమే కాక సంపాదించిన సొమ్మును సరియైన మార్గంలో పెట్టుబడులు పెట్టి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, పొదుపు చేయడం అలవర్చుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రణయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే ప్రతాప్, సుకుమార్‌రెడ్డి మనుషులు బెదిరించారు !

**పవన్‌కళ్యాణ్ అంటే వైసిపి నేతల్లో భయంపుడుతోంది !!**
**జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్**



**కావలి, నవంబరు 10 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట బిట్ 1లో జనసేన ఎంపిటిసిగా పోటీ చేసిన బలికిరి ప్రణయ్‌కుమార్‌ను పోటీ నుంచి తప్పుకోవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మన్నెమాల సుకుమార్‌రెడ్డిల మనుషులు వచ్చి బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారని జనసేన కావలి నియోజకవర్గ అళహరి సుధాకర్ తెలిపారు. జనసేన ఎంపిటిసిగా పోటీ చేసి చనిపోయిన ప్రణయ్‌కుమార్‌కు సంబంధించి పవన్‌కళ్యాణ్ చేసిన ట్వీట్‌పై కావలి ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేయడం పద్దతి కాదని తీవ్రంగా ఖండిస్తున్నామని అళహరి తెలిపారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం విడుదల చేసిన ప్రకటనలో అళహరి ధ్వజమెత్తారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చనిపోయిన ప్రణయ్‌కుమార్ తల్లికి 5 లక్షల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రణయ్ తల్లి ఎంపిటిసి ఎన్నికలలో ప్రణయ్ చేసిన వీడియో చూపిస్తూ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మన్నెమాల సుకుమార్‌రెడ్డిలు భయభ్రాంతులకు గురి చేశారని తన కుమారుడిని వారే చంపేశారని రోధిస్తూ పవనకళ్యాణ్‌కు మొరపెట్టుకుందన్నారు. ఈ వీడియో చూసిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆయన ఎవరో తెలియదని ఆటోతో బస్సుకు గుద్ది చనిపోయాడని, జనసేన పార్టీనే మేము లెక్కచేయడం లేదని విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఎంపిటిసిగా పోటీ చేసిన బలికిరి ప్రణయ్‌కుమార్ ఇంటి మీదకు మనుషులను పంపించి బెదిరించింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ఏకైక నాయకుడు పవన్‌కళ్యాణ్‌పై అవాకులు చెవాకులు పేలేది వైసిపి నేతలేనని దుయ్యబట్టారు. జనసేన పార్టీ అంటే జగన్‌రెడ్డి నుంచి ఎమ్మెల్యేల దాకా టన్నుల కొద్ది భయం వుందన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎనిమిదన్నరేళ్ల పాలనలో కావలి నియోజకవర్గంలో ఏమి చేశారో శ్వేతపత్రం విడుదల చేస్తే ప్రజలు తెలుసుకుంటారని ఎద్దేవ చేశారు. ప్రభుత్వ అవినీతిని బట్టబయలు చేయడానికి జనసేన సోషల్ ఆడిట్ ఈ నెల 12,13,14 తేదిలలో 'జగనన్న ఇళ్లు-పేదలందరికి కన్నీళ్లు' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా జగనన్న మోసం హ్యాష్ ట్యాగ్‌తో ఫోటోలు, వీడియోలు అప్‌లోడ్ చేసి ప్రభుత్వ అవినీతి, నిర్లక్ష్యాన్ని ప్రపంచానికి చూపిస్తామని జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ హెచ్చరికలు చేశారు.

# ఉదయగిరి సెబ్ అధికారిగా రవీంద్రబాబు



**ఉదయగిరి నవంబర్ 10 ప్రభాతవార్త:** ఉదయగిరి సెబ్ అధికారిగా ఎం రవీంద్రబాబు గురువారం బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన స్దానిక విలేఖర్లతో మాట్లాడుతు ఉదయగిరి సర్కిల్ పరిధిలో అక్రమమద్యాన్ని అరికట్టేందుకు పకడ్బందీగా చర్యలు చేపడతామని అన్నారు. పక్కరాష్ట్రాల నుండి అక్రమ మద్యం తరలించే వ్యక్తులపై నిఘా ఉంచుతామని అన్నారు. ఉదయగిరి సర్కిల్ పరిధిలో నిరంతరం తనీఖిలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అలాగే ఇసుక, గుట్కా, గంజాయి, నాటు సారాలను సైతం అరికట్టేందుకు చర్యలు చేపడతామని అన్నారు. చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అటువంటి వారి సమాచారం అందిస్తే తగు చర్యలు చేపడతామని అన్నారు.







## ప్రకృతి సోయగం

అపుడే ఉదయిస్తున్న సూర్యుడు, పచ్చని పొలాలు, రోడ్డుకు ఇరువైపులా కొబ్బరిచెట్లు, పొలం పనులకు వెళ్తున్న రైతులు.. ఆ సుందర దృశ్యాలను మాటల్లో వర్ణించలేం. స్వయంగా చూడాల్సిందే. ఇది కోనసీమ.. నెల్లూరా.. అన్నట్లు ఉండే సుందర మనోహర దృశ్యాలను ప్రభాతవార్త క్లిక్‌మనిపించింది.

ఫోటోలు: నందా మాల్యాద్రి











## నేటి నుండి జెబి కళాశాలలో అంతర్ కళాశాలల ఆటల పోటీలు

**కావలి రూరల్, నవంబరు 10 ప్రభాతవార్త** విక్రమ సింహపురి యూనివర్శిటీ అంతర్ కళాశాలల ఆటల పోటీలు కావలి జవహర్ భారతి కళాశాలలో ఈ నెల 11,12 తేదిలలో నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి తెలిపారు. బాస్కెట్‌బాల్ (మెన్), ఫుట్‌బాల్, కోకో, షటిల్, బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్ పోటీలు జరుగుతాయని తెలిపారు. విక్రమ సింహపురి యూనివర్శిటీ పరిధిలోని అన్ని కళాశాలలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కామాక్షితాయి సన్నిధిలో దుప్పట్లు పంపిణి



**బుచ్చి నవంబర్ 10 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్తలు బండి లక్ష్మీనరసారెడ్డి దంపతులు మరియు బొల్లినేని హజ రత్‌నాయుడు దంపతులు,వారి కుటుంబసభ్యులు భక్తులకు 6 వందల దుప్పట్లు పంపీణి చేశారు దేవస్దానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, దంపతులు తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ ప్రసన్నుడి హుండీ ఆదాయం 18.32 లక్షలు



**బిట్రగుంట, నవంబరు 10 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం శ్రీ స్వామి వారి, అమ్మవార్ల సన్నిధిలో వున్న హుండీలను లెక్కించారు. 3 నెలల 24 రోజులకు గాను హుండీల ఆదాయం 18 లక్షల 32 వేల 524 రూపాయలు లభించినట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణలు తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కోవూరు దేవాదాయ ఇన్స్‌పెక్టర్ యం.సుధీర్‌బాబు పర్యవేక్షణలో జరగగా ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు ఒట్టూరు మాల్యాద్రి, అరవ తులసిరాం, సి.హెచ్.కోటయ్య, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు రాచూరు పాపయ్య, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా డిమాండ్ చేయండి



**ఉదయగిరి నవంబర్ 10 ప్రభాతవార్త** భారతప్రధానమంత్రి నరేంద్రమోడీ శుక్రవారం విశాఖ పట్టణం వస్తున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్‌సిపి శ్రేణులు ప్రదానమంత్రిని కలిసి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందిగా కోరాలని మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నుబోయిన చెంచలబాబుయాదవ్ డిమాండ్ చేశారు. ప్రధానమం త్రిని అడిగే సత్తాగాని ధైర్యంగాని వైసిపి నాయకులకు ఉందా అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఈ రాష్ట్రానికి రైల్వే జోన్ ,విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రవేటు రద్దు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొని వస్తానని ప్రజలకు మాటచ్చిన ముఖ్యమంత్రి తీరా అదికారంలో కి వచ్చిన తరువాత కేంద్రంపై ఒత్తిడి తీసుకొని రావాలంటేనే భయపడుతున్నారని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలపై చిత్తశుద్ది ఉంటే ప్రదానమంత్రి నరేంద్రమోడీని ఈ విషయాలపై నిలదీయాలని కోరారు. ముఖ్యమంత్రి అదికారంలోకి వచ్చిన తరువాత కేంద్రంపై ఎలాంటి ఒత్తిడి చేయకపోవడం ఎన్నికల హామిలను అమలు చేయకపోవడమేనని జగన్‌మోహన్‌రెడ్డి తెలుసుకోవాలని అన్నారు.

## క్రాకుటూరు రామాలయంలో చోరీ

**కలిగిరి,నవంబర్10, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలోని క్రాకుటూరు రామాలయంలో చోరీ జరిగింది.కలిగిరి పోలీసులు తెలిపిన వివరాలమేరకుమండలంలోని క్రాకుటూరు రామాలయంలో బుదవారం అర్ద రాత్రి దాటిన తరువాత చోరీ జరిగింది. గునపంతో ఆలయ గేటును పగలకొట్టిన దొంగలుఆలయంలోని ఉండీ పగులకొట్టి అందులో ఉన్న సుమారు 15వేల రూపాయల ఉండీ సొమ్మను దొంగిలించారు. విషయంతెలుసుకున్న గ్రామపెద్దలు కలిగిరి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## టిప్పర్ ఢీకొని ఎలక్ట్రీషియన్‌కు తీవ్రగాయాలు



**కోవూరు, నవంబరు10ప్రభాతవార్త :** విధి నిర్వహణలో భాగంగా నిచ్చెన వేసుకుని విద్యుత్ స్తంభంపై మరమ్మ తులు చేస్తున్న గ్రామ పంచాయతీ ఎలక్ట్రిషియన్ పెద్ద మస్తానయ్యను వేగూరు వైపు నుంచి కోవూరుకు వ స్తున్న ఇసుక టిప్పర్ వేగంగా నిచ్చెనను ఢీకొంది. దీంతో మస్తానయ్య రోడ్డుపై పడి తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు అతన్ని యుద్దప్రాతిపదికన ఆసుపత్రికి తరలించారు.మస్తానయ్యకు వెన్నెముక, చేయి, కాలు విరిగి ప్రస్తుతం పరిస్థితి ఆందోళన కరంగా ఉందని తెలి య జేశారు. మస్తానయ్య గత 10 సంవత్సరాలుగా ఇనమడుగు గ్రామ పంచాయతీలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందింది.

## ఘనంగా అన్నదానం



**కోవూరు, నవంబరు10ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా చల్లా జ్యోతి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి-విజయలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

## నక్కా దినేష్‌ను బిజెపి పార్టీ నుంచి తొలగింపు

**అల్లూరు, నవంబరు 10 ప్రభాతవార్త** అల్లూరు మండలం ఇందుపూరు పంచాయతీకి సంబంధించి నక్కా దినేష్‌యాదవ్‌ను భారతీయ జనతా పార్టీ నుండి తొలగించడం జరిగిందని గురువారం అల్లూరు మండల బిజెపి అధ్యక్షులు కన్యాపూరి శ్రీనివాసులు తెలిపారు. పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తుండటంతో జిల్లా కార్యవర్గ సభ్యత్వం నుండి నక్కా దినేష్ యాదవ్‌ని బిజెపి నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## దాతృత్వం చాటుకున్న ఉపాధ్యాయురాలు



**వరికుంటపాడు,నవంబర్10,ప్రభాతవార్తః** వరికుంటపాడు ఉన్నతపాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కె.సుభద్ర ఎనిమిదివేల రూపాయల విలువ చేసే వంటసామగ్రిని పాఠశాలకు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకుంది.అనంతరం పాఠశాలలో మద్యాహ్నభోజనం తయారుచేసేందుకు వంటపాత్రలు లేక పోవడంతో ఆమె తన స్వంతనిధులు వెచ్చించి వంటపాత్రలతోపాటు విద్యార్థినులకు అవసరమైన జడ రిబ్బన్లను పాఠశాల ప్రదానోపాధ్యాయుడు శ్రీనివవాసులరెడ్డికి అందజేశారు.ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యయుడు శ్రీనివాసులరెడ్డితోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.ఈకార్యక్రమంలో మద్యాహ్నభో జన నిర్వాహకుడు గొడ్డు.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్షరచైతన్యంపై శిక్షణ



**వరికుంటపాడు,నవంబర్10,ప్రభాతవార్తః** నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు చేపట్టిన అక్షరచైతన్యం రెండవవిడతపై పంచాయతీకార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంటులు,మహిళా సంరక్షణ కార్యదర్శులు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు అద్వర్యంలో నిర్వహించారు.గురువారం స్థానిక ఎం.పి.డి.ఒ కార్యాలయంలో అక్షర చైతన్యం ఏరియా కోఆర్డినేటర్ బాదుల్ల ఆద్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించా రు.ఈ సందర్భంగా ఎం.పి.డి.ఒ మాట్లాడుతూ 15ఏళ్ళు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఈకార్యక్రమం చేపట్టడం జరిగిందని మండలంలో285మంది నిరక్షరాస్యులను గుర్తించామన్నారు.ఈనిరక్షరాస్యులను వాలంటీర్ల ద్వారా విద్యను భోదించి అక్షరాస్యులుగా చేసేందుకు వయోజనవిద్యద్వారా పాఠ్యపుస్తకాలు ఇతర విద్యాసామగ్రిని అందజేస్తామన్నారు ఎం.ఇ.ఒ షావుద్దీన్ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో శనగవిత్తనాలు

**కొండాపురం,నవంబర్10,ప్రభాతవార్తః**కొండాపురం మండలంలోని రైతు బరోసాకేంద్రాలలో శనగవిత్తనాలు పంపిణీచేయడం జరుగుతుందని ఎ.ఒ ప్రసూన తెలియ జేశారు.రైతులందరు మండలకేంద్రానికి రాకుండా పంచాయతీ పరిధిలోని రైతుబరోసాకేంద్రాల వద్దకువెళ్ళి శనగ విత్తనాలు తీసుకోవాలన్నారు.25కెజిల బ్యాగ్ 1210రూపాయలా యాబైపైసలు ధరావత్తుచెల్లించి తీసుకోవాలన్నారు.ఎకరాకి 25కిలోల చొప్పున ఒకరైతుకు 5ఎకరాలకు ఐదు సంచులు ఇవ్వడంజరుగుతుందన్నారు.మండలంలోని రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రేణమాలలో నీటి సమస్యపై డి.ఎల్.పి.ఒ విచారణ

**కొండాపురం,నవంబర్10,ప్రభాతవార్తః** కొండాపురం మండలం రేణమాలలో గతకొంత కాలంగా నీటిసమస్యతో గ్రామస్తులు గొడవపడిన విషయం విదితమే నీటి సమస్యపై డి.ఎల్.పి.ఒ కార్యాలయంలో కొందరు గ్రామస్తులు ఫిర్యాదు చేయగా ఈమేరకు డి.ఎల్.పి.ఒ కృష్ణమోహన్ గురువారం గ్రామంలో విచారణచేపట్టారుఇరువర్గాలు అక్కడకు చేరుకొని వారివారి సమస్యల్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఆయన నివేదిక ఉన్నతాదికారులకు పంపుతామన్నారు.

## మోటార్ సైకిళ్ల దొంగలకు 7 నెలలు జైలు శిక్ష

**కోవూరు, నవంబరు10పభాతవార్త :** కోవూరు, బుచ్చి పోలీస్‌స్టేషన్ల పరిధిలో 2022వ సంవత్సరంలో మోటార్ సైకిళ్ల దొంగతనాలు చేస్తూ పోలీసులకు చిక్కిన నలుగురు నిందితులకు ఒక్కొక్కరికి 7 నెలలు జైలు శిక్ష, రూ. 500 జరిమానా విధిస్తూ అడిషినల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జె. కాత్యాయినీ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు నరసింహకొండ, జొన్నవాడ ప్రాంతానికి చెందిన జి. సుబ్బారావు, జి. శ్రీనివాసులు, ఐ. సుబ్బయ్య, పి. సుబ్రహ్మణ్యం అనే నిందితులు 2022వ సంవత్సరంలో కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదు మోటార్ సైకిళ్లు, బుచ్చి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదు మోటార్ సైకిళ్లు దొంగిలించారు. ఈ మేరకు బుచ్చి పోలీస్‌స్టేషన్‌లో వీరిపై కేసులు నమోదు చేసి మోటార్ సైకిళ్లతో సహా నిందితులను కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికీ 7 నెలలు జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ మాల్యాద్రి వాదించారు.

## కాకాణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



**నెల్లూరు టౌన్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారిణి డాక్టర్ మందా రాణి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారిణి పి.బి.కె.పరిమళ, ఐటీడీఏ ఏపీవో శ్రీనివాసులు, ఏపీవో ఖలీల్‌లు గురువారం వ్యవసాయ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన స్వగృహంలో పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ 50 శాతం, ఐటీడీఏ 50 శాతం వాటాతో గిరిజన రైతులకు రూ.12000 విలువ చేసే 1000 ప్యాకెట్ల కూరగాయల విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.

## సంఘమిత్రల ద్వారా 2కోట్ల రుణాల మంజూరు




**వింజమూరు,నవంబర్10,ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని సాతానువారిపాళెంలో ఎస్‌బిఐ ఆధ్వర్యంలో రాత్రి శిబిరం కార్యక్రమంలో భాగంగా పొదుపు సభ్యులకు సంఘమిత్ర 2కోట్ల రూపాయల రుణాల చెక్కును బ్యాంక్ మేనేజర్ టి.రవిసుందర్ అందజేశారు. గురువారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌బిఐ మేనేజర్ రవిసుందర్, డిప్యూటీ మేనేజర్ వి.సతీష్ , వెలుగు ఎపిఎం శాలిని రోజ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యులు వారి జీవనోపాధిని మెరుగుపరచుకునేందుకు సహాయంగా బ్యాంక్ లింకేజీ రుణాలను విరివిగా అందిస్తున్నా మన్నారు. రుణాలు పొందిన గ్రూపు సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పొందిన రుణాలను సకాలంలో చెల్లిస్తూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విరివిగా రుణాలను అందిస్తున్నా మన్నారు. పశుపోషకులకు ఒక్కో పశువుకు దాణా కోసం 26వేల రూపాయలను రుణం కింద నగదును అందిస్తున్నా మన్నారు. అగ్రి ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ ద్వారా డైరీఫారమ్స్, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు 25లక్షల నుండి అవసరమైన మేర రుణాలను అర్హులైన వారికి మంజూరు చేస్తామన్నారు. బ్యాంక్ ద్వారా అందించే వివిధరుణాలను సకాలంలో అందిస్తున్నా మన్నారు .పొదుపు సభ్యులకు దరఖాస్తు చేసుకున్న రెండుమూడు రోజుల్లోనే వారి గ్రూపు లావాదేవీలను పరిశీలించి వెంటనే రుణాలను అందిస్తున్నా మన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత నగదు అధికారి వి.కోటేశ్వరరావ్, సిసిలు సునీత,లాజర్, విఒఎలు ఎస్.కె.షకీల, వై.శ్రీదేవి, ఎస్.కె.చాంద్‌పారీ , హలీమా , లక్ష్మీప్రసన్న , శారద, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## అంజాద్ ఆద్వర్యంలో ఘనంగా కాకాణి జన్మదిన వేడుకలు



**పొదలకూరు నవంబర్ 10 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యవసాయశాకామంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి జన్మదిన సందర్బంగా పొదలకూరు పట్టణంలో అంజాద్ ఆద్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఒకటో వార్డు సభ్యులు షేక అంజాద్ ప్రాతినిధ్యం వహిస్తున్న తొలుత స్దానిక మసీదులో ప్రార్దనలు నిర్వహించారు. అనంతరం స్దానిక పాఠశాలలో విద్యార్దులకు మిఠాయిలు పంచారు,అనంతరం భారీ కేకును కట్ చేసి బిట్ -1,ఎంపిటిసి సభ్యులు షేక్ షాకిరాబేగంతో కలిసి కేకు కట్ చేసి అందరికి పంచిపెట్టారు.అనంతరం శ్రీలక్ష్మీ వయోవృద్దుల ఆశ్రమంలో ఉన్న పేదలకు సుమారు 10 వేల రూపాయాల నిత్యావసర వస్తువులు కూరగాయాలు,బియ్యం, బ్రెడ్లు అందించారు.స్దానిక వైసిపి నాయకులు మున్నవరపు రవి,కాలంశెట్టి సుమలత,షేక్ జమీర్,వాలింటరీలు వెంకటరమణ,షభనా,ప్రణయ్,భాషా,ప్రవీణ్, షరినా,సుహాసినిలతో కలిసి స్దానిక ప్రవేటు,ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంచారు.అనంతరం టైలర్స్‌కాలనీలో ఎంపిపిఎస్ స్కూల్ నందు ప్రత్యేకంగా కాకాణి జన్మదిన వేడుకలను స్కూల్ ఇంచార్జి హెడ్‌మాస్టార్ పి సునం ద,స్కూల్ చైర్‌పర్సన్ ఎప్రసన్న ,వాలింటరీలతో కలిసి విద్యార్దులకు మంత్రి కాకాణి ఉండే పోటోలు పంచు తు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్బంగా షేక్ అంజాద్,షేక్ షకిరాబేగం మా ట్లాడుతు మంత్రి కాకాణి ఆదేశాల మేరకు ఎటువంటి అట్టహాసాలకు పోకుండా కేవలం సేవా కార్యక్రమాలు మాత్రమే నిర్వహించామని ప్రతి ఏటా కాకాణి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు.

## పచ్చదనం, పరిశుభ్రత పంచాయతీ లక్ష్యం



**వింజమూరు,నవంబర్10,ప్రభాతవార్త:** పచ్చదనం-పరిశుభ్రత ఊటుకూరు పంచాయతీ లక్ష్యమని సర్పంచ్ రొడ్డా వెంగమ్మ పేర్కొన్నారు. గురువారం పంచాయతీలో చేపట్టిన పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిశుభ్రతే లక్ష్యంగా చర్యలు చేపట్టామన్నారు. గ్రామంలోని రోడ్లన్నింటిని శుభ్రపరచి ఎక్కడ కూడా అపరిశుభ్రంగా ఉండకూడదని బ్లీచింగ్ చల్లించామన్నారు. హరిత రాయబారులతో ప్రతినిత్యం శుభ్రం చేయిస్తూ మురికినీరు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్‌ను విధిగా చల్లించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నా మన్నారు. ప్రస్తుతం వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పంచాయతీ పరిధిలో దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు పారిశుధ్యం మెరుగుపరుస్తూ దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. దోమలవలన టైఫాయిడ్ తదితర సీజనల జ్వరాలు వ్యాప్తి చెందుతాయ న్నారు. కావున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి పెంచలయ్య ,మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, హరితరాయబారులు పుల్లయ్య, గురవయ్య, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా స్కూల్ గేమ్స్



**వింజమూరు,నవంబర్10,ప్రభాతవార్త:** జిల్లా బాలుర ఉన్నతపాఠశాలలో జరుగుతున్న నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల్లో ఉత్సాహంగా క్రీడాకారులు పాల్గొన్నారు. గురువారం అండర్ 17,14 బాలబాలికలకు వేరువేరుగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, త్రోబాల్, బాల్‌బాడ్మింటన్ పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభకనపరచినవారిని జిల్లా పోటీలకు ఎంపిక చేశారు. ఈకార్యక్రమంలో పి.డి ఎన్.ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు వెలుగోటి కృష్ణ, మాచర్ల , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హరిహరపుత్ర ఆలయంలో అన్నదానం



**వింజమూరు,నవంబర్10,ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని పాతూరు పోస్టాఫీసువీధి ప్రసన్నానగర్‌లో వేంచేసియున్న హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని సీతారెడ్డి - పుష్పావతి, కుమారుడు చెన్నకేశవరెడ్డి, కోడలు లీల, కుమారులు రాజాహేంకేశ్‌రెడ్డి అన్నదాతలుగా వ్యవహరించారు. పార్థివ శివలింగానికి ప్రత్యేక పూజలు, వినాయకునికి అష్టోత్రం, సుబ్రహ్మణ్యస్వామికి పూజలు నిర్వహించారు. అయ్యప్పఆలయ గురు స్వాములు చేబ్రోలు వసంతరావ్, ఎసిడిసి ప్రసాద్, దేవర, మస్తాన్‌రెడ్డి, పూర్ణా, మనం హరీష్, వెలుగోటి కృష్ణలు స్వామివారికి పూజలు నిర్వహించారు. అన్నదానంలో అయ్యప్పమాలదారులు, గోవిందమాలదారులు, ఆంజనేయస్వామి మాలదారులు, కనకదుర్గమ్మమాల దారులు పాల్గొన్నారు.

## అక్షరచైతన్యానికి ప్రత్యేక కార్యాచరణ



**అనంతసాగరం,నవంబర్10,ప్రభాతవార్త:** మండలంలోని సచివాలయాల పరిధిలో గల గ్రామాల్లో వయోజనుల్లో అక్షరాస్యతను పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని మండల అభివృద్ధి అధికారి ఎ.మధుసూధన్‌రావ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఒ ఎ.మధుసూధన్‌రావ్ అక్షరచైతన్యంపై మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు మానస పుత్రిక అక్షరచైతన్యం ఫేస్-2లో భాగంగా గ్రామ వాలంటీర్ల ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి 100శాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ, మండల విద్యాధికారి ఎం.బాలకృష్ణారెడ్డి, ఎపిఎం రామన్‌రావ్, ఎడ్యుకేషన్ పర్యవేక్షకులు ఎల్.రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు వెడల్పుపై చర్యలు చేపట్టండి



**ఉదయగిరి నవంబర్ 10 ప్రభాతవార్త** కావలి నుండి సీతారామపురం వరకు నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారికి సంబంధించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం ఆయన ఉదయగిరిలోని సీతారామపురం, గండిపాళెం రహదారులను పరిశీలించారు. రోడ్డు వెడల్పుకు కావల్సిన ఏర్పాట్లు దుకాణాల తొలగింపులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట వైసిపి మండల పార్టీ కన్వీనర్ అక్కిరెడ్డి బాస్కర్‌రెడ్డి, ముర్తుజా, వైసిపినాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కరపత్రాలు విడుదల చేసిన చైర్‌పర్సన్




**బుచ్చి నవంబర్ 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్‌లో అపస్మా ఆద్వర్యంలో స్వచ్ఛ భారత్ కరపత్రం నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు అపస్మా వారు స్వచ్ఛభారత్ కరపత్రాలు విడుదల చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజలు కూడా ఈకార్యక్రమంలో పాలు పంచుకొని భాగస్వాములు కావాలని ఆమె పిలుపు ని చ్చారు. ఈకార్యమ్రంలో భాగంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజను, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డిని, కౌన్సిరల్ మోర్ల జయం తిని అపసా ్మ జిల్లా అద్యక్షులు నేలనూతల శ్రీదర్, బుచ్చి అద్యక్షులు అయుబుఖాన్ శాలువాలు కప్పి సత్క రించారు. బుచ్చి కరస్పాండెంట్స్ రామసుబ్బారెడ్డి, మస్తాన్‌సాహెబ్, సెయింట్ థామస్ సిస్టర్, రవి, శ్రీనివాస్, సుజన తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపాలి



**కావలి రూరల్, నవంబరు 10 ప్రభాతవార్త** విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపి అవసరమైనప్పుడు డాక్టర్ల సలహాలు, సూచనలు పాటించాలని డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ సుధీర్‌కుమార్, దంత వైద్యనిపుణులు డాక్టర్ వినయ్ వినోద్‌బాబులు తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు సూచనలు, సలహాలతో కావలి వెంగళరావునగర్‌లోని బిసి బాలుర వసతి గృహంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 120 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం డాక్టర్లు సుధీర్‌కుమార్, వినయ్ వినోద్‌బాబులు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించి వైద్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారులు సాల్మన్‌రాజు, చలపతిలు విద్యార్థులకు వైద్య సేవలందించిన డాక్టర్లు సుధీర్‌కుమార్, వినయ్ వినోద్‌బాబులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వసతి గృహ అధికారి ఎస్.కె.ఖాదర్‌బాషా, వసతి గృహ సంక్షేమాధికారి రవికుమార్, హాస్టల్ సిబ్బంది, హాస్పిటల్ పిఆర్వో ఆనంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమపథకాలు దేశానికి ఆదర్శం



**సంగం నవంబర్ 10 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి పనులు దేశానికి ఆదర్శమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రశంసించారు. తలుపూరుపాడు గ్రామంలో 7 లక్షలతో వాటర్‌ప్లాంట్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు తన తండ్రి మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి మంజూరు చేసిన 4 లక్షల రూపాయాలు, తన సోదరుడు దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి వాటర్‌ప్లాంట్‌కి కోసం అందజేసిన 3 లక్షలు నిదులు కలిపి 7 లక్షల రూపాయాలతో వాటర్‌ప్లాంట్ ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. అనంతరం కొరిమెర్ల గ్రామంలో ఆయన రెండోవరోజు కూడా పలు కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలతో ప్రభుత్వ సంక్షేమపథకాలు అందుతున్న తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 2.50 లక్షల కోట్లను ప్రజలకు సంక్షేమపథకాల ద్వారా స్వయంగా ఇచ్చిందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయం, వాలింటరీల వ్యవస్ద ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వారి ఇండ్ల ముంగిటికే వచ్చి చేరుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తెలుసుకున్న సమస్యలపై ఆయాశాఖల అధికారులతో ఆయన రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రావుల లక్ష్మీ, వైసిపి నాయకులు కంతాబత్తినరఘునాదరెడ్డి, తహసిల్దారు జయవర్దన్, ఎంపిడిఒ గోపి, తలుపూరుపాడు నాయకులు ఖరిముల్లా, ఎంపిటిసి సభ్యురాలు నూర్జహాన్, గుండాల చంద్రారెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేకపాటిని కలిసిన కావలి ఎమ్మెల్యే



**ఉదయగిరి నవంబర్ 10 ప్రభాతవార్త** కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గురువారం ఉదయగిరిలోని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వ్యక్తిగతపనిపై మర్రిపాడు మండలం కంపసముద్రం గ్రామానికి వెళుతు మార్గమద్యంలోని ఉదయగిరికి చేరుకొని ఎమ్మెల్యే మేకపాటిని కలిశారు. ఈ సంద్బంగా వారు జరగబోవు పట్టభద్రుల ఎమ్‌ఎల్‌సి ఎన్నికల గురించి చర్చించుకున్నారు. ఈ సంరద్బంగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉదయగిరి, కావలి, నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. అందులోభాగంగా కావలి నుండి ఉదయగిరి మీదుగా సీతారామపురం వరకు జాతీయ రహదారి మంజూరు చేయించారని త్వరలో పనులు కూడా పూర్తి అవుతాయని అన్నారు. ఎన్నికల మ్యానిపెస్టో ్లలో ప్రకటించిన అన్ని హామిలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కే దక్కిందని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి రాబోవు 2024 ఎన్నికలలో తిరిగి ముఖ్యమంత్రిగా రావడం తధ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ అక్కిరెడ్డి బాస్కర్‌రెడ్డి, ఉదయగిరి ఉపసర్పంచ్ ముర్తుజా, వెంకటేశ్వర్లు, యజ్దాని, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు విద్యార్థులకు వివిధ రంగాలలో పోటీతత్వం పెంపొందించాలి



**కావలి, నవంబరు 10 ప్రభాతవార్త** విద్యార్థులకు విద్యతో పాటు వివిధ రంగాలలో పోటీతత్వాన్ని పెంపొందించాలని, వారిలో దాగి వున్న సృజనాత్మకతను వెలికితీయాలని కావలి పట్టణంలోని డాక్టర్ ఉమాచంద్, డాక్టర్ మాధురి దంపతులు తెలిపారు. డాక్టర్ విశ్వోదయ బాలల దినోత్సవ సాంస్కృతిక పోటీలు విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో డాక్టర్ రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో గురువారం జవహర్ భారతి యంయం హాలులో జరిగాయి. ఈ పోటీలను డాక్టర్ ఉమాచంద్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రాథమిక స్థాయి, ఉన్నత స్థాయి పాఠశాలల విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా వివిధ పోటీలను డాక్టర్ రామ్‌సెంటర్ నిర్వాహకులు నిర్వహించడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఎల్‌కెజి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు సాంస్కృతిక పోటీల నిర్వహించడం వల్ల ఓ పండుగ వాతావరణం నెలకొనిందన్నారు. పాఠశాల స్థాయిలోనే వివిధ రంగాలలో విద్యార్థుల్ని తీర్చిదిద్ది మేధస్సును పదును పెట్టాలన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు అని డాక్టర్ ఉమాచంద్ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డిలు మాట్లాడుతూ ఈ రోజు చిత్రలేఖన పోటీలు, 11వ తేది వక్తృత్వ పోటీలు, ఏకపాత్రాభినయం పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ బి.జ్యోతిశ్రీ, నారాయణ, నల్లూరు రామకృష్ణ, నల్లూరు లక్ష్మి ప్రశాంతి, సూరిశెట్టి రామచంద్రయ్య, మల్లికార్జునశర్మ, జి.కోటేశ్వరరావు, డి.ఉమామహేశ్వరి, శిరీష, అమరావతి, హరికృష్ణ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం



**అల్లూరు, నవంబరు 10 ప్రభాతవార్త** అల్లూరు మండలంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని గురువారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిర్వహించారు. ముందుగా చవటపాళెం కాలనీ, సెటిల్మెంట్ కాలనీ, క్రిస్టియన్‌పేట కాలనీ, రాజారెడ్డి కాలనీలలో ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వారి కుటుంబానికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాల కరపత్రాలు అందజేసి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. రాబోవు రోజులలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని నాయకులకు, కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నెమాల సుకుమార్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపిపి దగ్గుగుంట శశిరేఖ, సామంతుల సురేష్‌రెడ్డి, కోదూరు సాధక్‌రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, పెనుబోలు సుధీర్‌రెడ్డి, మునిరాజా, ఇస్మాన్ షరీఫ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముసునూరు గురుకుల పాఠశాల అభివృద్ధికి పాటుపడతాం



**కావలి, నవంబరు 10 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు గురుకుల బాలికల పాఠశాల అభివృద్ధికి పాటుపడతామని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన వైసిపి నేతలతో గురుకుల పాఠశాలను సందర్శించారు. తరగతి గదులను పరిశీలించారు. దాదాపు 250 మంది విద్యార్థినులు చదువుతున్న ఈ పాఠశాలకు తరగతి గదులు పెంచాలని కోరడం జరిగిందన్నారు. విద్యార్థినులతో ఆయన ముచ్చటించారు. కొన్ని ప్రశ్నలు అడిగారు. 'జగన్ మామ స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్స్, షూస్ అందరికి అందాయా అని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం, రాత్రి సమయాలలో భోజనం ఎలా వుంటుంది అని ఎమ్మెల్యే అడిగారు. అన్ని బాగున్నాయని విద్యార్థినులు సమాధానం చెప్పారు. విద్యార్థినులకు స్లీలు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. గురుకుల పాఠశాల పరిసరాలను పరిశీలించి తగు సూచనలు అందజేశారు. గురుకుల పాఠశాల నిర్వాహకులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు తిరివీధి ప్రసాద్, గంధం ప్రసన్నాంజనేయులు, కనమర్లపూడి వెంకట నారాయణ, పేరం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాకాణి జన్మదినం సందర్బంగా విద్యార్దులకు ప్లేట్లు పంపిణి



**వెంకటాచలం నవంబర్ 10 ప్రభాతవార్త** మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డికి విద్యార్దులు అంటే ఎంతో ప్రేమ, విద్యార్దులు పట్ల, పేదల పట్ల, ఎప్పుడు తన అబిమానాన్ని చూపిస్తారు. మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి జన్మదిన సందర్బంగా వెంకటాచలంలో జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య ఆద్వర్యంలో వెంకటాచలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్దులకు ప్లేట్లు పంపిణి చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాచలంలో కేక్ కట్ చేసిన మంత్రి కాకాణి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్దులకు ప్లేట్లు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లడుతూ పేద విద్యార్దులకు పేద ప్రజలకు అవసరమైన దుప్పట్లు, బుక్స్, క్రీడా సామాగ్రి వస్తువులను కాకాణి జన్మదిన సందర్బంగా పంపిణి చేయటం అబీనందనీయమన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తోలిత మంత్రి కాకాణి నివాసంలో విద్యార్దులకు పంపిణి చేసిన తరువాత వెంకటాచలంలోని అన్ని పాఠశాల విద్యార్దులకు అందజేశారు. ఈకార్యక్రములో కనుపూరు, సర్పంచ్, కసుమూరు సర్పంచ్, నాటకం శ్రీనివాసులు, శివ, మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



**నెల్లూరురూరల్, నవంబరు10 ప్రభాతవార్త** రూరల్ పరిధిలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసేందుకు కృషి చేస్తున్నామనిశాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ - మనప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం 34వడివిజన్ స్థానిక సూర్యప్రకాష్‌కాలనిలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామిలను నెరవేర్చడమే కాక సంక్షేమం అందరికీ అందుతుందా లేదా తెలుసుకునేందుకు గడపగడపకూ కార్యక్రమం దోహదప డుతుందన్నారు. స్థానిక సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కరిస్తూ ముందుకుసాగారు. అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత దేశంలోనే మెరుగైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్



**కలిగిరి, నవంబర్10, ప్రభాతవార్త;** అబివృద్ధి చెందిన రాష్ట్రాలలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ముందు వరసలో ఉందని ఉదయగిరి శాసన సబ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా గురువారం కలిగిరి మండలంలోని చిన్న అన్నలూరు నూతన సచివాలయ భవన ప్రారోబోత్సవ కార్యక్రమంలో యంఎల్‌ఏ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ప్రారంబోత్సవ అనంతరం మేకపాటి అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఏరాష్ట్రంలో లేని విదంగా మన ముఖ్యమంత్రి సచివాలయ వ్యవస్తన మన రాష్ట్రంలో తీసుకురావడం జరిగిందన్నారు. ఇది దేశానికే ఆదర్శమన్నారు. సచివాలయ వ్యవస్త ద్వారా ఇంటి ముందుకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. అబిశీద్దిలో రాష్ట్రం దేశంలోనే ముందువరసలో ఉందన్నారు ఉదయగిరి నియోజకవర్గంలో జిల్లాలోనే ప్రథమంగా 95శాతం సచివాలయాలను పూర్తిచేసి జిల్లాలోనే ఉదయగిరి ముందుందన్నారు. స్వర్గీయ వైయస్‌రాజశేఖర్‌రెడ్డి పాలనలోప్రజలు సుఖసంతోషంగా ఉంటే ఆయన తనయుడు తండ్రికి మించిన తనయుడిగా పేరుతెచ్చు కున్నారన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మరలా మనం గెలిపించుకోవాలని 24లో మరలో జగన్‌మోహన్‌రెడ్డిని సియంగా చూడాలన్నారు. అదేక్రమంలో ఉదయగిరిలో మరలానన్ను గెలిపించాలన్నారు. కాగా గడపగడపకూ కార్యక్రమం 100రోజులు పూర్తి చేసుకున్న సందర్బంగా చిన్న అన్నలూరు పంచాయితీకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అదేవిదంగా తొగురువారం పాలెంలో ఇంటర్నల్‌రోడ్డు, తాగు నీటి సమస్య వెంనే తీర్చాలని అదికారులకు సూసించారు. ఈకార్యక్రమంలో కలిగిరి జడ్పీటీసిపాలూరి మాల్యాద్రిరెడ్డి, మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, కుడుముల దిన్నిఆడు సింగిల్ విండో అద్యక్షులు మొలకా శ్రీనివాసులురెడ్డి, సర్పంచి ధనమ్మ, నాయకులు విల్సన్, తాసిల్దారు క్రిష్ణప్రసాద్, యండిఓ కళాదర్‌రావు, బొల్లినేని వెంకట సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు కుట్టుమిషన్ పంపిణీ



**కోవూరు, నవంబరు10ప్రభాతవార్త** : వేగూరు పంచాయతీకి చెందిన ఎస్‌కే కరిష్మా అనే యువతికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా స్వయం ఉపాధికి గానూ కుట్టుమిషన్‌నుకోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి పంపిణీ చేశారు. దీంతో ఆర్థికాభివృద్ధిని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా ఆయనఎస్‌కే కరిష్మా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నర సింహులురెడ్డి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, వైసీపీ నేతలు మహేష్ యాదవ్, సుధీర్, విజయసేనారెడ్డి, అమర్, సొసైటీ డైరెక్టర్ జనార్దన్, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సెమిష్టర్ ఫలితాల్లో సత్తాచాటిన కృష్ణచైతన్య విద్యార్థులు



**నెల్లూరు, నవంబరు10 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ ప్రదమసెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు అన్నీ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్శిటీ ప్రధమర్యాంకులు కైవశం చేసుకున్నారు. బిఎస్సీ విభాగంలో ఎన్.కాంచన నూటికి నూరుశాతం మార్కులు సాదించి జయకేతనం ఎగురవేశారు. అలాగే ఎం.చందు దివ్య, ఎస్.హరిణి, ఎన్.నందుప్రియలు 99.8శాంత సాదించి ద్వితీయస్ధానాన్ని కైవశం చేసుకోగా టి.పూజ, పి.రుక్సా ర్‌భేగం 99.5శాతంతో తృతీయస్దానాన్ని దక్కించుకుంది. జి.శ్రీలక్ష్మి, ఆర్.బాలభార్గవిలు 99.1శాతంతో సత్తాచాటారు. బిసిఏ విభాగంలో ఎం.అఖిలేష్99.5శాతం తో యూనివర్శిటీ ప్రధమర్యాంకును సాధించగా డి.హిమబిందు99.1శాతం, పి.లోకేశ్వరి99శాతం, జి.కమలవాసిని98.5శాతం, కె.అమృత98.3శాతం సాదించారు. బిఎస్సీ లైఫ్‌సైన్స్‌లో యస్వంతి99శాతంతో యూనివర్శిటీ ప్రదమస్ధానాన్ని కేవం చేసుకుంది. అలాగే షేక్.సుమయ, కె.శ్రీవల్లిలు98శాతంతో ద్ వితీయస్ధానాన్ని దిక్కించుకున్నారు. బిబిఏ విభాగంలో ఎం.సాత్వికి98శాతం మార్కులతో యూనివర్శిటీ ప్రధమర్యాంకును సాధించింది. షేక్.యాసిన్95.5శాతం, అభిషేక్‌జైన్94.5 శాతం సాధించారు. బికాంలో ఇ.ద్వి, ఏ.చేతనలు 96శాతం మార్కులతో యూనివర్శిటీ ప్రదమర్యాంకులను కైవశం చేసుకున్నారు. కై.భాగ్యలక్ష్మి పి.అర్పిత, జి.నిఖిల్‌లు 93శాతంతో యూనివర్శిటీ ఉత్తమ ర్యాంకులను కైవశంచేసుకున్నారు. ఈ సందర్బంగా స్ధానిక కళాశాలలో ర్యాంకర్లకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణచైతన్య విద్యాసంస్ధల డైరెక్టర్లు ఆర్‌వి.కృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డిలు ఈ సందర్బంగా మాట్లడుతు తమ విద్యార్థులు అన్నీ విభాగాల్లో యూనివర్శిటీ టాపర్లుగా నిలువటం గర్వకారణమన్నారు. 17 మంది విద్యార్థులు 99శాతంకు పైగా మార్కులు సాధించారని 46మంది 98శాతంకు పైగా, 181మంది 95శాతం, 539మంది 90శాంకు పైగా మారు ్కలు సాధించటం జరిగిందన్నారు. గణితంలో 622మంది, స్టాటిస్టిక్స్‌లో 126మంది, అకౌంట్స్‌లో 10మంది, ఫిజిక్స్‌లో 27మంది, ఎలక్ట్రానిక్స్‌లో21మంది, కెమిస్ట్రీలో 11మంది, బయోటెక్‌లో ముగ్గురు విద్యార్థులు నూటికి నూరుశాతం మార్కులు సాధించి సత్తాచాటారన్నారు. విద్యాబోధనలో నూతన సాంకేతికతను వినియోగించటం, ఉత్తమ అధ్యాపక బృందం, వారాంతపు పరీక్షల నిర్వహణ, వంటి వాటితో తమ విద్యార్థులు ఇటువంటి ఫలితాలు సాధించటం జరిగిందన్నారు. అనంతరం ర్యాంకర్లకు పుష్ప గుచ్చాలు అందించి అభినందించారు. డీ న్ సుధారాణి, అడ్మి న్ డీన్ సి.రామాం జనేయులురెడ్డి, ప్రిన్సి పాల్స్ ఎన్ . నాగయ్య, అధ్యాపకు లు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... సంతపేట, దర్గామిట్ట, బారకాసు, కొండాపురం, మండలాలకు విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031